Regd. No. H 18

విడిప్రతి 30 పైసలు

శుక్రవారం 10-12-71

హరనాథపురంలో

ఇండ్లప్లాట్లు

నెల్లూరు హరనాథపురంలో ఇండ్ల ప్లాట్లకు పనికివచ్చు 3 ఎకరాల స్థలం అమ్మబడును. మొత్తంగాకాని, విడిగాకాని అమ్మబడును. ఈ పొలానికి మూడు వైపుల ఇండ్లువున్నవి. వివరాలకు:-

ఎస్. మస్తాన్‌రెడ్డి.

(మద్రాసు బస్‌స్టాండు సమీపం)

నెల్లూరు - ఫోన్: 466.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపుటి 43 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 49

10-12-71 శుక్రవారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్ లో

DJANGO

SHOOTS FIRST

జాంగో షూట్స్ ఫస్ట్

గొప్ప గన్ ఫైటింగ్‌చిత్రం (కలర్)

# ఎన్నికలు వాయిదా పడ్డాయి- రాజకీయాలు చప్పబడ్డాయి!

## అందరి తహతహ యుద్ధవార్తలకే!

యాహ్యాఖాన్ యుద్ధోన్మాదం మూలంగా భారతదేశానికి యుద్ధం, అత్యవసర స్థితి వచ్చాయి. అత్యవసర స్థితి కారణంగా మన రాష్ట్రంలో ఎన్నికలు వాయిదా పడ్డాయి. దానితో రాజకీయాలు చప్పబడిపోయాయి.

పి. వి. నరసింహారావుగారు, ఎన్నికల అనంతరం కూడా ముఖ్యమంత్రిగా వుంటారా? బ్రహ్మానందరెడ్డిగారేం చేస్తారు? ఆ వర్గం తరపున ఎవరు నాయకత్వానికి పోటీ చేస్తారు? సంజీవయ్య వర్గం, నరసింహారావు గారితో పూర్తిగా సహకరిస్తుందా? అడ్‌హాక్ కమిటీ నిర్మాణంలో జాప్యం ఎందుకు జరుగుతున్నది? కారకులు ఎవరు? ఇలాంటి ప్రశ్నలు ఇప్పుడు వినపడటంలేదు. మిగత దేశమంతటవలెనే ఇక్కడ కూడా ప్రజలు రాజకీయవాదులు అందరూ సరిహద్దుల్లో జరుగుతున్నయుద్ధం గురించే ఆలోచిస్తున్నారు. వార్తల కోసం తహతహలాడుతున్నారు. దినపత్రికలు 50 పైసల నుంచి 80 పైసలు దాకా ఒకొక్కటి అమ్ముడుపోతున్నాయి. కొన్ని స్థానిక పత్రికలు ప్రత్యేకంగా సాయంత్రం అనుబంధ సంచికలు వేస్తున్నాయి. అవి వీధుల్లోకి వచ్చిన వెంటనే అమ్ముడు పోతున్నాయి. నగరంలో ఏ వీధిలోకి వెళ్ళినా ఒకటో రెండో ఇరానీ హోటళ్లు కనిపిస్తాయి. ఉదయం 5 నుంచి రాత్రి 1 వరకు తెరిచే వుంటాయి. రేడియో కార్యక్రమాలు అన్ని స్టేషన్ల నుంచి అన్నివేళల్లోను ఇరానీ హోటళ్లలో వినవచ్చును. రేడియో పాకిస్తాన్ వార్తలను కూడా ఇరానీ హోటళ్లలో వినవచ్చును. సాధారణంగా హడావుడిగా వుండే ఈ హోటళ్లు ఇపుడు నిశ్శబ్దంగా వుంటున్నాయి. రేడియో పాకిస్తాన్ వినిపించడం లేదుకాని ఆల్ ఇండియా రేడియో వార్తలుకూడా వినిపించడం లేదు. కారణం ఈ హోటళ్లు యజమానులు ప్రస్తుతం అసలు రేడియోలను వాడడం లేదు. ఈ యజమానులంతా ఇరానీజాతీయులు. ఇరాన్‌కు పాకిస్తాన్‌కు వున్న స్నేహం అందరికీ తెలిసిందే. ఈ సఖ్యత కారణంగా పాకిస్తాన్ అపజయ పరంపర

**మా హైదరాబాదు విలేఖరి**

వార్తలు వినడం, ప్రజానీకానికి వినిపించడం వీరికి బహుశా ఇష్టముండదు.

హైదరాబాదులో పాకిస్తాన్‌పట్ల సానుభూతికల జనాభా చాలావుంది. చైనా పాకిస్తాన్ పక్షాన యుద్ధంలో ప్రవేశించి, భారత దేశాన్ని చిత్తుగా ఓడిస్తుందని వీరి నమ్మకం. ఇలా పాకిస్తాన్ పట్ల సానుభూతి కలవారి సంఖ్య పూర్వం కంటే ఇప్పుడు చాలా తక్కువే. బహుశా ఒకటిరెండు తరాల తరువాత పరిస్థితి మారవచ్చును. యువతరంలో స్వదేశాభిమానం బాగా కనిపిస్తుంది. ఈ మధ్య స్థానిక ముస్లిం ప్రముఖులు, ముఖ్యంగా మేధావివర్గానికిచెందిన, రచయితలు, డాక్టర్లు, లాయర్లు, యూనివర్సిటీ ప్రొఫెసర్లు, పలువురు తమ సమాజంలో కరుడు కట్టుకొని పోయిన మతవాద ధోరణి అభివృద్ధి నిరోధకత్వాన్ని ధైర్యంగా ఖండిస్తున్నారు.

ఇలాంటి వారంతా భారత ప్రభుత్వం బంగ్లాదేశ్ ప్రభుత్వానికి పరిగణననిస్తూ చేసిన నిర్ణయంపట్ల తమ హృదయపూర్వకమైన సంతోషాన్ని, సంతృప్తిని వ్యక్తం చేస్తూ ప్రకటన చేశారు. పాకిస్తాన్ దురాక్రమణ పర్వాను చైనా భారత వ్యతిరేక విధానాన్ని తీవ్రంగా ఖండించారు. ఇన్ని మన జాతీయ సమైక్యతను పటిష్ఠం చేసే ధోరణులు. వీటిని ప్రోత్సహించవలసిన అవసరం ఎంతైనా వుంది.

యుద్ధం ప్రారంభమైందో లేదో అప్పుడే వస్తువుల ధరలు, ముఖ్యంగా ఆహార పదార్థాలు, కిరోసిన్, చక్కెర ధరలు బాగా పెరిగిపోయాయి. కిరోసిన్ చాలా దుకాణాల్లో దొరకడమే లేదు. వాకబు చేస్తే రవాణాలో కొంత ఇబ్బంది కలుగుతున్నా మొత్తం మీద సప్లయి బాగానే జరుగుతున్నదని తెలుస్తున్నది. ఐనా చిల్లర దుకాణాల వాళ్ళు స్టాకు లేదంటారు. బ్రతిమాలగా బ్రతిమాలగా తాము కోరిన ధర చెల్లిస్తే, ఎంతో అంత ఇస్తారు. చక్కెర ధరకూడా ఆకాశాన్నంటుకుంటున్నది. ఈనాటికి కిలోకి రూ. 2-75 చొప్పున తీసుకుంటున్నారు. బియ్యం విషయం చెప్పనే అక్కరలేదు. కొత్త బియ్యం ఇంకా అంగళ్ళలోకి రాలేదు. డిశంబరు దాటినప్పుడు గాని రావేమో. పాతబియ్యం ధరలు క్వింటాలు 1 కి రూ. 160 నుంచి 175 దాకా వున్నాయి. ముతక బియ్యం ధరలుకూడా హెచ్చుస్థాయిలోనే వున్నాయి. రూపాయికి కిలో చొప్పున అమ్మే చౌక దుకాణాల్లో స్టాకులు ఉండడంలేదు. నిజానికి ఏ చౌక దుకాణాల్లోకూడా సరిగా రూపాయికి కిలో బియ్యం దొరకడంలేదు. రూపాయి పైన పదిపైసలు దాకా వసూలు చేస్తున్నారు. రెండునెలల క్రితమే రేషనింగ్ పెట్టి వున్నట్టయితే ఇంత గందరగోళముండేది కాదేమో. కాని కంట్రోల్సు అన్నా రేషనింగ్ అన్నా ప్రభుత్వభయం. అందులో ఎన్నికల ముందు అలాంటి నిర్ణయాన్ని ప్రభుత్వం తీసుకొనదు. బ్రహ్మానందరెడ్డిగారి హయాంలో చాలా ఉదారంగా బియ్యం ఎగుమతికి అనుమతులీయబడ్డాయి. అందువల్లనే ఇప్పుడీ కరువు ఏర్పడిందంటే అతిశయోక్తి కాదు.

దొంగ నిలవలు, రవాణా, అధికలాభార్జనలాంటి నేరాలను కనిపెట్టి తగుచర్యలు తీసుకొనేటందుకు ప్రభుత్వ విజిలెన్సు సెల్లును నియమించింది. కాని ఏ కారణం చెప్పకుండా సెల్లుసిబ్బందిని ప్రభుత్వం తగ్గించివేసింది. దీనితో ఆహారానికి సంబంధించిన నేరాలను పూర్తిగా అరికట్టే శక్తి సెల్లుకులేకుండా పోయింది. ఈ సిబ్బందిని హెచ్చించాలనే వుద్దేశం ప్రభుత్వానికి వున్నప్పటికీ, ఏవో కారణాలపై ఇంతవరకు ప్రభుత్వం చర్య తీసుకోలేదు. ఒకవేపు బియ్యం రవాణాకు అనుమతులీయడం, మరోవైపు దొంగరవాణాను నిరోధించే సిబ్బందిని తొలగించడం, రాష్ట్రంలో కరువు కొంత ఏర్పడినప్పుడు, అలా చేయడం ఒక బ్రహ్మానందరెడ్డిగారి ప్రభుత్వానికే చెల్లింది. ఇప్పటికైనా విజిలెన్సు సెల్లు సిబ్బందిని హెచ్చించవలసిన అవసరం చాలావుంది. లేకపోతే సహజంగా ఏర్పడిన కొరతను మన వర్తకులు వణిక్ వ్యూహములు వచ్చి కరువుగా మార్చివేస్తారు.

జిల్లాలనుండి వస్తున్న వార్తలుకూడా

—తరువాత 7 వ పేజీలో



పాకిస్తాన్ దుశ్చర్యలను దృఢచిత్తంతో, సమయజ్ఞతతో నెదుర్కొంటూ; విజయ పరంపరలను పొందుతూ, దేశప్రజల జోహారులకు, మిత్ర దేశాల ప్రశంసలకు పాత్రమైన సబల ప్రధాని ఇందిరాగాంధీ.

### ఒంగోలులో రిక్రూట్ మెంటు



ఒంగోలులో సైన్యంలో చేరడానికి యువకులు అసంఖ్యాకంగా ముందుకువస్తున్నారు. 5 తేదీ రిక్రూట్ చేయబడిన యువకులు, రిక్రూటింగు సిబ్బందే పైచిత్రం. ఎడమనుండి నాల్గవవారు జిల్లా ఎంప్లాయిమెంటు ఆఫీసరు శ్రీ మహావిష్ణు.

Ask For

GWALIOR **HEADLINERS** SUITING

**Terenesho**

**Nellore.**

OPPOSITE: **BOMBAY DYEING.**

